# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ:  28-02-2025                    సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  ఈరోజు  యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డర్ లేయన్ తో ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు.

- ❖ ఉత్తరాఖండ్ లో ఈరోజు చోటు చేసుకున్న ప్రమాదంలో మంచు చరియలు కింద 57 మంది కార్మికులు చిక్కుకున్నారు.

- ❖ సైన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు గమనించాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సూచించారు.

- ❖ క్షయవ్యాధిని 2030 నాటికి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా తెలిపారు.

==========================

భారత్-యూరోపియన్ యూనియన్ సంబంధాలకు ప్రజా సంబంధాలే బలమైన ఆస్తి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  పేర్కొన్నారు. ఈ రోజు న్యూ ఢిల్లీలో యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డర్ లేయన్ తో ప్రధానమంత్రి ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. అనంతరం చేసిన ఉమ్మడి ప్రకటనలో నరేంద్రమోదీ మాట్లాడుతూ.. విద్య, పరిశోధనలు, వాణిజ్యం, పారిశ్రామిక రంగాలకు సంబంధించి ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. భారతదేశపు యువ ప్రతిభ యూరప్ తో కలిసి ఎన్నో ఆవిష్కరణలు సృష్టించగలవని పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్ కొత్త వీసా "క్యాస్కేడ్" పాలనను భారతదేశం స్వాగతిస్తుందని చెప్పారు. 2025 నుండి భారతదేశం-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యం కోసం ప్రతిష్ఠాత్మకమైన కార్యాచరణను రూపొందించాలని ఈ రోజు ఇరుపక్షాలు నిర్ణయించుకున్నాయని ప్రధానమంత్రి తెలియజేస్తూ....

(వాయిస్ 35 సెకన్లు)

=========================

సైన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు గమనించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. ఈ రోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా న్యూ ఢిల్లీలోని డీఆర్‌డీవో విజ్ఞాన్ భవన్‌లోజరిగిన కార్యక్రమానికి కేంద్రమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కొన్నాళ్లపాటు తాను సైన్స్ అధ్యాపకుడిగా పని చేశానని తెలిపారు. నోబెల్ పురస్కార గ్రహీత సీవీ రామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని.. ఆయన గౌరవార్థం ప్రతీ సంవత్సరం ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో సైన్స్ ముఖ్యపాత్ర పోషిస్తోందని, దేశ ప్రగతిలో విద్యార్థులు కొత్త ఆవిష్కరణలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోందని, రక్షణ రంగంలోనూ అనేక మార్పులు తీసుకొస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు.

=========================

ఉత్తరాఖండ్ లో పెను ప్రమాదం చోటు చేసుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ భారీగా మంచు కురుస్తుండటంతో ఈ రోజు ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. వాటి కింద పదుల సంఖ్యలో బీఆర్ ఓ కార్మికులు చిక్కుకుపోయారు. బద్రీనాథ్ ధామ్‌లోని జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారమందుకున్న పోలీసులు, బోర్డర్ రోడ్స్ సంస్థ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బద్రీనాథ్‌కు సమీపంలో ఉన్న మనా గ్రామంలోని బీఆర్‌ఓ క్యాంప్‌కు సమీపంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది. మొత్తం 57 మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కుకుపోయినట్లు బీఆర్‌ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సీఆర్ మీనా వెల్లడించారు. ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మాట్లాడుతూ... సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే కార్మికులందరినీ కాపాడుతామని తెలిపారు.

=========================

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో భారత్ - EU ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. సెమీకండక్టర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్, గ్రీన్ హైడ్రోజన్ మరియు పరస్పరం లాభదాయకమైన వాణిజ్య పాలనలో నూతన అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నమని డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. డిజిటల్ భాగస్వామ్యం, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలు, వాణిజ్యం, పెట్టుబడులు, స్థితిస్థాపక సరఫరా గొలుసులలో సాధించిన పురోగతిని కూడా ఆయన సమీక్షించారు.

విరామం

=========================

దేశంలో క్షయవ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జెపి నడ్డా అన్నారు. ఈ రోజు ఒడిసాలోని పూరిలో 9వ జాతీయ శిఖరాగ్ర సదస్సును కేంద్రమంత్రి ప్రారంభిచారు. అనంతరం మాట్లాడుతూ... 2030 నాటికి క్షయవ్యాధిని అంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశంలోని ప్రతి జిల్లాలో 30 రోజులలోపు క్యాన్సర్ రోగులకు చికిత్స అందించే డేకేర్ సెంటర్‌లను ప్రారంభించనున్నామని తెలిపారు. దేశ జనాభాలో 90 శాతం మంది "ఆయుష్మాన్ భారత్ యోజన" ప్రయోజనాలను పొందుతున్నారని మంత్రి నడ్డా తెలియజేశారు. మెరుగైన ఆరోగ్య సేవల కోసం దేశ ఆరోగ్య రంగానికి బలమైన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొంటూ...

(వాయిస్ 20 సెకన్లు)

==========================

న్యాయం-ఆధారిత, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని రూపొందించడంలో ఫోరెన్సిక్ సైన్స్ ది కీలక పాత్ర అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము అన్నారు. గాంధీనగర్‌లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయ మూడో స్నాతకోత్సవంలో ఈరోజు రాష్ట్రపతి ప్రసంగిస్తూ... భారతీయ వారసత్వాన్ని ఆధునికతతో మిళితం చేసి, అందరికీ న్యాయం చేసే దిశగా భారత్  నిలుస్తుందని ఉద్ఘాటించారు. సకాలంలో న్యాయం అందించడంలో ఫోరెన్సిక్ సైన్స్ విస్తరిస్తుందన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా విద్యార్థులు సహకరించాలని ఆమె పేర్కొంటూ....

(వాయిస్ 26 సెకన్లు)

==========================

యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న శాస్త్ర సాంకేతిక మహోత్సవం విజ్ఞాన్ వైభవ్-2025ను ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ... యువత పోటీతత్వాన్ని అలవరుచుకుని సాంకేతికతలో రాణించాలని పిలుపునిచ్చారు. దేశ భద్రత కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మానవజాతి అభివృద్ధిలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రగతిశీల అభివృద్ధికి  సైన్స్ ప్రధాన అంశంగా నిలిచిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

(వాయిస్ 27 సెకన్లు)

==========================

ప్రముఖ ఒడియా సినీ నటుడు బెచ్చి మొహంతి మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము సామాజిక మాధ్యమం వేదికగా ఈరోజు విచారం వ్యక్తం చేశారు. మొహంతి అనేక ఒడియా చిత్రాలలో ప్రధాన పాత్ర పోషించడం ద్వారా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని, అలాగే ఒడియా చిత్రాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఆయన మరణం ఒడియా చలనచిత్ర రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

==========================

ప్రపంచ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్) క్రియేటర్‌లకు,  స్టోరీ టెల్లర్‌లకు 'వేవ్స్ ఎక్స్‌ప్లోరర్ ఛాలెంజ్' యు ట్యూబు ద్వారా ప్రదర్శించడానికి అవకాశాన్ని అందిస్తోంది. ఇందులో కంటెంట్ సహజంగా వుండాలి.  వ్లాగ్‌కు 7 నిమిషాలు.. వీడియోకు ఒక్క నిమిషం సమయం కేటాయించబడింది. ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రసార ప్రచార మంత్రిత్వ శాఖ సమన్వయంతో వేవ్స్ కార్యక్రమం రూపొందించబడింది.

==========================

==========================